JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి I శనివారం 17-01-2026
Medchal - Malkajgiri I Saturday 17-01-2026
Follow: jayabherinews
సంపుటి : 02 I సంచిక : 231
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 231 I Pages : 8 I ₹: 5

## విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me
jayabheripaper@gmail.com






## జయభేరి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- జయభేరి మీడియా 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ సిఐ చంద్ర శేఖర్

జయభేరి, షాద్ నగర్, జనవరి 16 :

ప్రజల సమస్యలను వెలికి తీసేది కేవలం మీడియా రంగమే అని.. జయభేరి దినపత్రిక ఎడిటర్ అండ్ పబ్లిషర్ మోతె రఘు తిరుపతి రెడ్డి రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జయభేరి జర్నలిస్టు బన్నె శ్రీకృష్ణ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ సిఐ చంద్ర శేఖర్ ఆవిష్కరించిన్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ నియోజక వర్గ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏసిపి లక్ష్మీనారాయణ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ... ప్రజలకు నమ్మదగిన వార్తలను అందిస్తూ అత్యంత ప్రజాదరణ పొందిన జయభేరి పత్రిక ఎంతోకాలంగా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు.
జర్నలిజం విలువలను కాపాడుతూనే ప్రజా సమస్యలను వెలికితీయడంలో పాత్రికేయులు ముందుండాలని.. పత్రికా విలేకరులు ఏ చోట ఏం జరిగినా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సామాజిక మాధ్యమాలలో తెలపడంలో ముందుంటారని అన్నారు. నియోజకవర్గం ఎక్కడ కూడా శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నమని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రయాణికులు ప్రతి ఒక్కరు పాటించాలని రోడ్డు ప్రయాణంలో ప్రమాదాలు జరగకుండా ప్రయాణికుల కోసం అవగాహన కార్యక్రమాలు కూడా జనవరి ఆఖరి వరకి చేపడుతున్నట్టు వెల్లడించారు. పోలీసు అధికారుల కార్యక్రమల ప్రకటనలు మీడియా ప్రజలకు అన్ని విధాలుగా చేరే విధంగా మరింత కృషి చేయాలి అని అన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం




- స్పీకర్ పై సుప్రీం కోర్టు గరం గరం

జయభేరి, న్యూఢిల్లీ :

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎమ్మెల్యే ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్కు సమయం ఇచ్చినా, ఇంకా పూర్తి నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం అసెంబ్లీ స్పీకర్కు మరో అవకాశం ఇచ్చింది. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని, ఇది చివరి అవకాశమని పేర్కొంది. ఇకపై నిర్ణయం తీసుకోకుంటే తీవ్రంగా వ్యవహరించాల్సి వస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా వింటర్ వెకేషన్ తరువాత తొలిసారి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై ఇవాళ శుక్రవారం (జనవరి 16) విచారణ చేపట్టింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం ఈ కేసును విచారించింది. మరోవైపు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో ఏడుగురిపై అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా జనవరి 15న పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్యల ఫిరాయింపులపై పిటిషన్లను స్పీకర్ తిరస్కరించారు.

## మేడారానికి పోటెత్తిన భక్తులు



జయభేరి, ములుగు :

మేడారం మహా జాతరకు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ములుగు గట్టమ్మ తల్లి ఆలయం వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. జాగారం నుంచి మేడారం వరకు వాహనాల రద్దీ కొనసాగుతుండగా, కన్నెపల్లి, జంపన్నవాగు, హరిత హోటల్ వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పోలీసులు ట్రాఫిక్ను మళ్లిస్తున్నారు. పొలాల్లో తాత్కాలిక పార్కింగ్ ఏర్పాట్లు చేసి వాహనాలను అక్కడికి మళ్లిస్తున్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర జరగనుండటంతో రాబోయే రోజుల్లో మరింత రద్దీ పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# ప్రజా పాలనలో కొలువుల పండుగ




- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఉద్యోగ నియామకాలు
- 2014 నుంచి 2024 వరకు పదేళ్ల పాటు ఉద్యోగ నియామకాలు జరగలేదు
- తొలి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే గొప్ప ఘనత సాధించాం
- గ్రూప్-I, II, III, IV నియామకాలను ఒక యజ్ఞంలా భావించి చేపట్టాం
- తెలంగాణ 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యం
- తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోని వారు ఎవరైనా ఉంటే, వారి జీతంలో 10 నుంచి 15 శాతం కోత విధించి ఆ మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాలో జమ చేస్తాం

*రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలతో పాటు ప్రైవేటు రంగంలో కూడా ప్రపంచంతో పోటీ పడే విధంగా యువతను తీర్చిదిద్దే కార్యక్రమాలను చేపడుతామని వెల్లడించారు. ప్రజా పాలనలో కొలువుల పండుగలో భాగంగా 25 శాఖలకు సంబంధించిన గ్రూప్–IIIలో ఎంపికైన 1,370 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను లాంఛనంగా అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కొత్తగా ఎంపికైన ఉద్యోగులు రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.*

జయభేరి, హైదరాబాద్ :

"పరిపాలనలో ప్రక్షాళన జరగాలంటే సంపూర్ణంగా సహకరించాలి. కొత్తగా చేరిన వారంతా చిత్తశుద్ధితో పనిచేయాలి. దేశంలోనే అత్యధికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదగాలంటే మీరంతా కష్టపడి పనిచేయాలి. తలవంచకుండా, 30 నుంచి 35 సంవత్సరాల పాటు తెలంగాణ కోసం తల ఎత్తుకుని పనిచేశానని గర్వంగా చెప్పుకునేలా పని చేయాలి. ఉద్యోగం ఒక భావోద్వేగం. ఈ భావోద్వేగం తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో మిమ్మల్ని భాగస్వాములను చేస్తుంది. తద్వారా తెలంగాణను ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దగలం. 4 కోట్ల మంది ప్రజల కోసం పనిచేసే బాధ్యతను మీరు తీసుకోబోతున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఉద్యోగ నియామకాలు జరుగుతాయని ప్రజలు భావించారు. అయితే 2014 నుంచి 2024 వరకు పదేళ్ల పాటు ఉద్యోగ నియామకాలు జరగలేదు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో 14 సంవత్సరాల పాటు గ్రూప్-I నియామకాలు కూడా చేపట్టలేదు.
ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే గొప్ప ఘనత సాధించాం. గడిచిన రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేశాం. గ్రూప్-I, II, III, IV నియామకాలను ఒక యజ్ఞంలా భావించి చేపట్టాం. ప్రస్తుత పరిస్థితుల్లో విద్య అన్ని ప్రాంతాలకు వ్యాపించినప్పటికీ నాణ్యమైన విద్య అందడం లేదు.

...మిగతాది 2 లో

# పురపోరు

## రిజర్వేషన్లు ఖరారు

- మునిసిపాలిటీలలో 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లు
- బిసిలకు బిసి డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు మేరకు ఖరారు



జయభేరి, హైదరాబాద్, జనవరి 16 :

మున్సిపల్ ఎన్నికల నిర్వహణను ప్రభుత్వం మరింత వే గవంతం చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ టికె శ్రీదేవి రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీటిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా 10 కార్పొరేషన్‌లు, 121 మున్సిపాలిటీలు ఉన్నాయి.మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలలో ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన కేటాయించగా, బిసిలకు బిసి డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు మేరకు ఖరారు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లలో

...మిగతాది 2 లో



## జగన్ మళ్లీ పాదయాత్ర

జయభేరి, విజయవాడ, జనవరి 16 :

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తమ పార్టీ అధినేత జగన్ అనుసరించబోయే వ్యూహాన్ని వెల్లడించారు. 2027లో పార్టీ ప్లీనరీ సమావేశం ముగిసిన వెంటనే జగన్ రాష్ట్రవ్యాప్తంగా భారీ పాదయాత్ర చేపడతారని ఆయన స్పష్టం చేశారు. 2029 ఎన్నికలు ఒక 'టగ్ ఆఫ్ వార్' (బలప్రదర్శన) లాంటివని, దానికి సిద్ధమయ్యేందుకే ఈ పాదయాత్ర అని ఆయన వివరించారు.2019 ఎన్నికలకు ముందు జగన్ చేపట్టిన పాదయాత్ర, 'నవరత్నాలు' అనే శక్తివంతమైన

...మిగతాది 2 లో

## బాసర ఐఐటిలో యూనివర్సిటీ ఏర్పాటు

2 లో




## ఎట్టకేలకు నోబెల్ శాంతి బహుమతి

జయభేరి, న్యూ ఢిల్లీ, జనవరి 16 :

నోబెల్ శాంతి పురస్కారం అందుకోవాలన్న ట్రంప్ కల ఎట్టకేలకు నెరవేరింది. గురువారం నాడు ఆ పురస్కారాన్ని అందుకున్నారు. అయితే ఇక్కడే ఒక ట్విస్ట్ ఉంది. అది ఆయనకు నోబెల్ కమిటీ ఇచ్చిన అవార్డు కాదు.. వెనెజువెలా విపక్ష నేత మారియా కొరీనా మచాడో ఇచ్చింది.




## 20న భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడు

జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 16 :

భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడు రానున్నారు. ఈనెల 19వ తేదీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. 20వ తేదీన పార్టీ కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నారు. బీజేపీ జాతీయ రిటర్నింగ్ ఆఫీసర్ కే లక్ష్మణ్ ఆ ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను రిలీజ్ చేశారు.




## గిరిజన గ్రామంలో హోంమంత్రి అనిత పర్యటన

జయభేరి, అనకాపల్లి :

కోటవురట్ల మండలం గొట్టివాడ శివారు మారుమూల గిరిజన గ్రామమైన అణుకులో మంత్రి అనిత పర్యటించారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రజా పాలనలో కొలువుల పండుగ

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 16.5 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1.20 లక్షల మంది అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నప్పటికీ ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడిందో అందరూ ఆలోచించాలి. కారణాలను మనమే విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన విద్యను అందించాల్సిన గురుతరమైన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. నాణ్యమైన విద్య, అవసరమైన నైపుణ్యాలు లేకపోవడం వల్ల అంతర్జాతీయ అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని అందిపుచ్చుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో మాదిరిగా పేదలకు ఇవ్వడానికి ప్రభుత్వానికి భూములు లేవు. నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉంది. జీవితంలో మార్పు తీసుకొచ్చేది విద్య ఒక్కటే. చదువే జీవితానికి గౌరవాన్ని తీసుకొస్తుంది. స్వాతంత్ర్యం సాధించిన వందేళ్ల నాటికి భారత్ ప్రపంచంలోనే అతి బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. తెలంగాణ 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఇప్పుడు కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న వారంతా 2047 నాటికీ ప్రభుత్వ సేవల్లో కొనసాగుతారు. పేదవారు మీ వద్దకు వచ్చినప్పుడు, మీ సొంత తల్లిదండ్రులు వచ్చినట్లే స్పందించాలి. తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోని వారు ఎవరైనా ఉంటే, వారి జీతంలో 10 నుంచి 15 శాతం కోత విధించి ఆ మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాలో జమ చేస్తాం..” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎట్టకేలకు నోబెల్ శాంతి బహుమతి

తాను అందుకున్న నోబెల్ శాంతి బహుమతిని ఆమె ట్రంప్‌నకు ఇచ్చేశారు. గురువారం ట్రంప్‌తో వైట్‌హౌస్‌లో భేటీ అయిన సమయంలో నోబెల్ శాంతి పురస్కారాన్ని ట్రంప్‌కు ఆమె అందజేశారు. సమావేశం అనంతరం ఈ విషయాన్ని మచాడోనే స్వయంగా వెల్లడించారు.నోబెల్ శాంతి పురస్కారం అందుకోవడానికి తాను అర్హుడిని అని డోనాల్డ్ ట్రంప్ గతంలో పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. మచాడో నోబెల్ పురస్కారం గెలుచుకున్నప్పుడు కూడా ఆమె నాయకత్వ సామర్థ్యంపై ట్రంప్ సందేహాలు వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడికి నేను నోబెల్ శాంతి పురస్కారాన్ని అందజేశానని తెలిపారు. ఈ సందర్భంగా చారిత్రక ఘటనను ఉదాహరించారు. అమెరికా స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఫ్రెంచ్ సైనికాధికారి మార్క్విస్ డి లాఫాయెట్.. వెనెజువెలా విమోచకుడు సిమోన్ బొలివార్‌కు పతకం అందజేశారని గుర్తుచేశారు. రెండు శతాబ్దాల తర్వాత ఇప్పుడు బొలివార్ ప్రజలు వాషింగ్టన్ వారసుడిగా భావించే వ్యక్తికి ఈ పురస్కారాన్ని తిరిగి అందజేస్తున్నారని వ్యాఖ్యానించారు. వెనెజువెలా ప్రజల సంక్షేమం కోసం ట్రంప్ చేస్తున్న కృషికి గుర్తుగా తనకు వచ్చిన నోబెల్ శాంతి పురస్కారాన్ని అందజేశానని మచాడో తెలిపారు. వెనెజువెలా ప్రజల స్వేచ్ఛ సాధన కోసం ట్రంప్ చేస్తున్న కృషిపై తమకు విశ్వాసం ఉందని తెలిపారు. వెనెజువెలా ప్రజలు ఎదుర్కొంటున్న బాధలను ఆయన అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఆ పురస్కారాన్ని ట్రంప్ తన వద్దే ఉంచుకున్నారా? లేదా అన్న విషయంపై మాత్రం ఆమె స్పష్టత ఇవ్వలేదు. అయితే నిబంధనలకు ప్రకారం ఒకరికి అందజేసిన పురస్కారాన్ని మరొకరికి బదిలీ చేయడం, ఇతరులతో పంచుకోవడం కుదరదని గతంలోనే నోబెల్ కమిటీ ఇప్పటికే స్పష్టం చేసింది. విజేత పేరు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొంది.

## 20న భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడు

జనవరి 19వ తేదీన మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్య నామినేషన్ దాఖలు చేసుకోవాలి. ఇక సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య నామినేషన్ విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. ఒకవేళ అవసరం అయితే పోలింగ్ 20వ తేదీన నిర్వహించనున్నారు. ఆ రోజే కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటిస్తామన్నారు. అయితే పార్టీ వర్గాల ప్రకారం ప్రస్తుతం బీజేపీ జాతీయ తాత్కాలిక అధ్యక్షుడిగా ఉన్న నితిన్ నబిన్ ఆ పదవిని గెలుచుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. జేపీ నడ్డా స్థానంలో నబిన్ ఆ బాధ్యతలు చేపట్టే ఛాన్సు ఉన్నది. నితిన్ నబిన్‌కు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా అండ ఉన్నది.

## గ్రామంలో హోంమంత్రి అనిత పర్యటన

హోం మంత్రి అనితకు అణుకు గిరిజనులు ఘన స్వాగతం పలికారు. అణుకులో పరిదేశమ్మతల్లిని మంత్రి దర్శించుకున్నారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా గిరిజనులతో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కనుమ పండగ సందర్భంగా గిరిపుత్రులతో గడిపారు. రోడ్డు మంజూరు చేయించిన మంత్రి అనితకు ప్రత్యేక ధన్యవాదాలు గిరిజనులు చెప్పారు. గిరిజనులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. లణుకు ప్రజలను పేరు పేరున ఆప్యాయంగా పలకరించి,యోగ, క్షేమాలు తెలుసుకున్నారు. చిన్నారులతో ముచ్చటించారు. పిల్లలకు పుస్తకాలు,గిరిజనులకు సంక్రాంతి కానుక ఇచ్చారు. గిరిజనులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. గిరిజనులతో కలిసి హోం మంత్రి అనిత, మంత్రి కుమారుడు, కుమార్తె భోజనం చేసాడు. మంత్రి కుమారుడు నిఖిల్ అణుకు యువకులకు క్రికెట్ కిట్, స్పోర్ట్స్ టీ షర్ట్స్ అందజేసారు. గిరిజనులు పండించిన కూరగాయలను, పంటలను మంత్రి కు స్థానికులు బహుకరించారు. మంత్రి మాట్లాడుతూ మీతో ప్రశాంతంగా పండగ చేసుకోవాలని ఇక్కడకు వచ్చాను. మీ అందరితో కలిసి పండగ చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం. నా పిల్లలను కూడా తీసుకువచ్చాను. మీ గ్రామానికి ఏమి కావాలో అన్ని చేస్తాను. రెండు కోట్ల 50 లక్షల రూపాయలు రోడ్డు మంజూరు అయినది. రోడ్డు మంజూరు ఆర్డర్ కాపీతో వచ్చానని అన్నారు. మీరంతా సంతోషంగా ఉండాలి. పిల్లలు చక్కగా చదువుకోవాలి. మంచి, మంచి ఉద్యోగాలు చేయాలి. 2014 నుండి 2019 వరకు ఈ గ్రామంలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నాం. రేషన్ డిపోను అణుకు గ్రామంలో ఏర్పాటు చేస్తున్నాను. త్వరలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తాను. ఈ గ్రామంలో 20 మంది పిల్లలు ఇంటర్,డిగ్రీ వరకు చదువుకున్నారు. ఇద్దరు ఆడపిల్లలు డిగ్రీ చదువుకోవడం చాలా సంతోషం. అణుకులో ఒక్కో ఇంటికి, ఒక బాత్ రూమ్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

## జగన్ మళ్లీ పాదయాత్ర

మేనిఫెస్టో రూపకల్పనకు ఎలా దోహదపడిందో గుర్తుచేస్తూ, రాబోయే పాదయాత్ర ఉద్దేశాన్ని పేర్ని నాని వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో సమాజంలో వచ్చిన మార్పులు, ప్రజలు ఎదుర్కొంటున్న కొత్త సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకే జగన్ మళ్లీ ప్రజల్లోకి వెళ్తున్నారని తెలిపారు. కాలంతో పాటు ప్రజల సమస్యలు మారుతుంటాయని, వాటిని నేరుగా చూసి అర్థం చేసుకున్నప్పుడే ఒక నాయకుడు సరైన పరిష్కారాలు చూపగలడని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ యాత్ర ద్వారా ప్రజల "హృదయాలను, హృదయ స్పందనను" తాకడమే జగన్ లక్ష్యమని పేర్కొన్నారు.భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూనే, 2024 ఎన్నికల ఓటమికి దారితీసిన పాలనాపరమైన లోపాలను పేర్ని నాని నిక్కచ్చిగా అంగీకరించారు. ముఖ్యంగా, ఎమ్మెల్యేల పనితీరుకు మద్దతు ఇచ్చేలా ముఖ్యమంత్రి కార్యాలయాన్ని (సీఎంఓ) జగన్ నిర్వహించడంలో పర్యవేక్షణాపరమైన వైఫల్యం ఉందని ఆయన ఒప్పుకున్నారు. ఒక ప్రభుత్వం విజయవంతం కావాలంటే, నాయకుడి చుట్టూ ఉన్న సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధుల పనులకు అడ్డుపడకుండా, వారికి సహకరించాలని అన్నారు. గతంలో జరిగిన ఈ పాలనాపరమైన పొరపాట్లను సరిదిద్దుకోవడం, 2029లో తిరిగి అధికారంలోకి రావడానికి తమ పార్టీ విశ్వసనీయతకు చాలా కీలకమని భావిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుత అధికార కూటమి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడం కూడా 2029 రోడ్‌మ్యాప్‌లో ఒక ముఖ్యమైన భాగంగా పేర్కొన్నారు. తమ ప్రభుత్వం సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడంపైనే దృష్టి పెట్టిందని, ఈ సమయంలో వైసీపీ సోషల్ మీడియా విభాగం కొంత నిష్క్రియాత్మకంగా మారిందని నాని అంగీకరించారు. ఇదే అదునుగా ప్రత్యర్థి మీడియా వర్గాలు తమపై విష ప్రచారం చేశాయని, అది కూడా ఓటమికి ఒక కారణమని విశ్లేషించారు. అందుకే ఇప్పుడు కూలీల నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల వరకు పార్టీ మద్దతుదారులందరినీ తిరిగి యాక్టివేట్ చేసి, డిజిటల్ వేదికలపై ప్రభుత్వ వాదనలను దూకుడుగా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు.

# బాసర ఐఐటిలో యూనివర్సిటీ ఏర్పాటు

- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం
- అదిలాబాద్ లో ఎయిర్ పోర్టు, పారిశ్రామిక వాడ ఏర్పాటు
- సీఎం రేవంత్ రెడ్డి



జయభేరి, నిర్మల్ :
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటే నాకు ప్రత్యేక అభిమానం. జల్ జంగల్ జమీన్ అని నినదించిన పోరాటాల గడ్డ ఇది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. అందుకే పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు ఇస్తానని చెప్పానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ లో జరిగిన “ప్రజా పాలన ప్రగతి బాట” బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా అభివృద్ధి పథంలో సాగేది. కానీ కారణాలు ఏవైనా ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రాజెక్టుల పూర్తి కోసం కృషి చేస్తున్నాం. ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ మంజూరు అయినా ఎవరికి వారు తమ ప్రాంతానికే రావాలనుకోవడంతో యూనివర్సిటీ ఏర్పాటు జాప్యమైంది. బాసర ఐఐటి లో యూనివర్సిటీకి ఏర్పాటు చేసుకుందాం . ఇందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కి సూచన చేస్తున్నానని అన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షలు నిర్వహించాలని పెద్దలు సుదర్శన్ రెడ్డి కి సూచన చేస్తున్నా. మీరు ఒక నివేదిక తయారు చేసి ఇవ్వండి... ఆదిలాబాద్ కు కావాల్సిన అభివృద్ధి, రావాల్సిన నిధులను మంజూరు చేసుకుందాం. ఆదిలాబాద్ రైతాంగానికి నీళ్లు ఇవ్వాలంటే తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించాల్సిందే. బడ్జెట్ సమావేశాల లోపు తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై సంపూర్ణ నివేదిక ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సూచన చేస్తున్నా. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించుకుందాం.. ప్రతీ చుక్కను ఒడిసిపట్టుకుని ఆదిలాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేసుకుందాం. ఎర్రబస్సు తిరగని ఆదిలాబాద్ లో ఎయిర్ బస్ తిరిగేలా ఎయిర్ పోర్టును ఏర్పాటు చేసుకుందాం . కేవలం ఎయిర్ పోర్టు ఒక్కటే ఏర్పాటు చేసుకుంటే సరిపోదు .ఆదిలాబాద్ లో అతిపెద్ద పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసుకుందాం . పదివేల ఎకరాలు సేకరించి ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఎన్నికలు ముగిసాక అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళదాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. ప్రజలకు మంచి జరగాలన్నదే మా ఆలోచన. ప్రజల కోసం.. ప్రాంత అభివృద్ధి కోసం ఎవరినైనా కలవడానికి వెనకాడను. నేను పైరవీల కోసం ఎవరి దగ్గరకు వెళ్లను.. నాకు పర్సనల్ ఎజెండాలు లేవు. ఆనాటి పాలకులు చేసిన అప్పులు.. ఉతితాడుగా మారి ప్రజల ఊపిరి తీసే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధానిని ఎన్నిసార్లయినా కలుస్తా. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను మంజూరు చేయించుకుందాం. ఇందుకు బీజేపీ ప్రజా ప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించాలి . పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ఎజెండా. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నాం . పేదలకు సన్న బియ్యం అందిస్తున్నాం.. సన్నాలకు బోనస్ అందిస్తున్నామని అన్నారు. రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం.. ఆర్టీసీ బస్సులకు ఆడబిడ్డలని యజమానులను చేశాం . మహిళా స్వయంసహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతున్నాం. ప్రజలకు మంచి జరుగుతుంటే పదేండ్లు అధికారం అనుభవించినవాళ్లు చూసి ఓర్వలేకపోతున్నారు. నేను ప్పిపోయినవారి గురించి, పడిపోయిన వారి గురించి మాట్లాడదలచుకోలేదని అన్నారు. నాకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజలకు మంచి చేయడానికే కేటాయిస్తా. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసేవారిని, అభివృద్ధి చేసే వారినే గెలిపించుకోండి గత ఎన్నికల్లో గెలిచాం.. రాబోయే ఎన్నికల్లో గెలుస్తాం. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తాం. చనాక కొరటా కు సీ. రామచంద్రా రెడ్డి పేరు, సదర్మట్ బ్యారేజీకి నర్సారెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించాం. ప్రజలకు sవలందించిన ఆ ఇద్దరి పేర్లు రెండు ప్రాజెక్టులకు పెట్టాలని అధికారులకు సూచన చేస్తున్నానని అన్నారు.



# యుద్ధానికి దారి తీస్తున్న సంక్షోభం

ఇరాన్ నిరసనల సంక్షోభం యుద్ధానికి దారితీస్తోంది.అమెరికా సైనికులు ఇరాన్ దిశగా కదులుతున్నాయి. ఇరాన్ ప్రతీకార చర్యలు ప్రకటించింది. నిరసనల్లో హింసకు దిగిన ఇరాన్‌పై ట్రంప్ గట్టి సూచనలు జారీ చేశారు. ఇప్పుడు అది సైనిక చర్యలుగా మారనుంది. పశ్చిమాసియా స్థావరాల నుంచి భారీ ఎయిర్‌ఫోర్స్ ఇరాన్ లక్ష్యంగా ఉంది. యూఎస్ బేసుల నుంచి యుద్ధ విమానాలు, డ్రోన్లు, ఇంధన ట్యాంకర్లు ఇరాన్ వైపు బయలుదేరాయి. ఇది దాడి సిద్ధతలకు స్పష్టమైన సంకేతం. ప్రాంతీయ ఉద్రిక్తత మరింత పెరిగింది.అమెరికా చర్యలకు ఇరాన్ తిరుగుబాటు పన్నుతుంది. దాడి వస్తే తిరిగి ఒడ్డుబాటు చేస్తామని హెచ్చరించింది. ఇది ఉభయకాలీన యుద్ధ ఆకర్షణలకు దారి తీసే అవకాశం.ఈ పరిణామాలు మధ్యప్రాచ్యంలో పెద్ద సంఘర్షణకు దారితీయవచ్చు. ఇరాన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభంతో 20 రోజులుగా దేశ ప్రజలు నిరసనలతో హోరెత్తిస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారు. వీటికి అమెరికా మద్దతు తెలుపుతోంది. మరోవైపు నిరసనలను ఇరాన్ అణచివేస్తోంది. ఇప్పటికే 2 వేల మందికిపైగా మరణించారు. ఈ క్రమంలో అమెరికా ఇరాన్‌పై దాడికి సిద్ధమవుతోంది. అయితే దాడి తీవ్రతపై ఇంకా స్పష్టత లేదు. ఖతార్‌లోని అల్-ఉదెయిద్ వైమానిక బేస్‌తో పాటు పలు ప్రాంతీయ స్థావరాల నుంచి సిబ్బందిని ఆపాద్ చేస్తోంది అమెరికా. ఇరాన్ రక్షణ చర్యలు చేపట్టింది. భారత్,బ్రిటన్ తమ దేశ పౌరులను వెనక్కి రావాలని సూచించాయి.ఆందోళనల సమయంలో మృతుల సంఖ్య 2,571కి చేరింది. ప్రజలు భయంతో రాత్రులు గడుపుతున్నారు. భద్రతా సిబ్బందిలోని సుమారు 100 మందికి సామూహిక అంత్యక్రియలు జరిగాయి. నిరసనకారులపై ఇరాన్ చర్యలు తప్పుబట్టి ట్రంప్ మానవత్వం చూపాలని కోరారు. లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. జాతీయ భద్రతా సమావేశాల్లో ఇరాన్ వ్యూహాలు చర్చించారు.ఇరాన్ జ్యుడీషియరీ ప్రధాని ఘోలామ్ హుసేన్ మొహెస్నీ-ఎజీ, ఆందోళనకారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలస్యం వల్ల ప్రభావం తగ్గుతుందని అన్నారు. మరణశిక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది టెహ్రాన్. మరోవైపు ఇంటర్నెట్ బ్లాక్ చేసిన ఇరాన్‌లో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ ఉచిత సేవలు అందిస్తోంది. ఉపగ్రహాల ద్వారా పౌరులు బయటి ప్రపంచంతో కనెక్ట్ అవుతున్నారు.పరిస్థితులు తీవ్రతరం కావడంతో భారత్ తన పౌరులకు ఇరాన్ వదిలి వెళ్లాలని సూచించింది. కొత్తగా ప్రయాణాలు మానుకోవాలని హెచ్చరించింది. అక్కడ 10 వేల మందికిపైగా భారతీయులు ఉన్నారు.అమెరికా మిత్రరాజ్యాలు ఆలర్ట్‌లో ఉన్నాయి. ఇరాన్ ఆర్థిక, సైనిక ఒత్తిడులు పెరిగ్తున్నాయి. అంతర్జాతీయ మధ్యవర్తిత్వం అవసరమవుతుంది. అమెరికాతో ఏడాదిగా సన్నిహితంగా కొనసాగుతున్న పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ ఇప్పుడు ఇరుకున పడుతున్నారు. ఇటీవలే హమాస్‌ను అంతం చేయడానికి పాలస్తీనాలో యూఏఈ సైన్యంతో కలిసి పాల్గొనాలని డొనాల్డ ట్రంప్ పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్‌ను ఆదేశించారు. పాకిస్తాన్ ప్రజలకు పాలస్తీనాతో సత్సంబంధాలు సానుభూతి ఉన్నాయి. ఇలాంటి తరుణంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా, హమాస్‌కు వ్యతిరేకంగా రంగంలోకి దిగడం పాకిస్తాన్ సైన్యానికి సవాల్‌గా మారింది. దీనిపై తర్జనభర్జన పడుతున్న తరుణంలో పాకిస్తాన్‌కు ట్రంప్ నుంచి మళ్లీ కీలక ఆదేశాలు అందాయి. ఇరాన్‌పై యుద్ధానికి సిద్ధమవుతున్న తరుణంలో పాకిస్తాన్‌కు చెందిన 30 వేల మంది సైనికులను ఇరాన్ సరిహద్దులో మోహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌కు అమెరికా అధికారుల నుంచి ఫోన్ కాల్ వచ్చిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌లో అమెరికా-ఇజ్రాయిల్ కూటమి ఏదైనా భూ ఆపరేషన్‌లకు మద్దతుగా ఈ చర్య ఉండవచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల మధ్యప్రాచ్యంలో ఇజ్రాయిల్-ఇరాన్ మధ్య ఘర్షణలు తీవ్రమైన స్థితిలో ఉన్నాయి, ఇది ప్రాంతీయ భద్రతకు సవాలుగా మారింది. ఈ పరిణామాలు భారతదేశానికి కూడా ప్రభావం చూపవచ్చు. పాకిస్తాన్ ఇరాన్ సరిహద్దులో శ్రద్ధ పెంచడం వల్ల భారత్-పాకిస్తాన్ సరిహద్దులపై ఒత్తిడి తగ్గవచ్చు. అయితే, అమెరికా ప్రభావంతో పాకిస్తాన్ మధ్యప్రాచ్య విషయాల్లో ఎక్కువగా జోక్యం చేసుకుంటే, దక్షిణాసియాలో బలాబలాలు మారుతాయి. భారత్ తన రక్షణ వ్యూహాలను మళ్లీ పరిశీలించాల్సి వస్తుందిఅమెరికా-ఇజ్రాయిల్ కోఆర్డినేషన్ పెరిగితే, ఇరాన్‌పై భూ దాడుల అవకాశం ఉంది. పాకిస్తాన్ ఈ సందర్భంలో తన సరిహద్దులను రక్షించుకోవడమే కాకుండా, మిత్రరాజ్యాలకు సహాయం చేయవచ్చు. ఇది చైనా, రష్యా వంటి ఇరాన్ మిత్రులతో ఉద్రిక్తతలను పెంచవచ్చు. ప్రపంచ శాంతి కోసం ఐక్యరాష్ట్ర సమితి జోక్యం అవసరం.ఇరాన్‌పై యుద్ధం మొదలైతే చమురు ధరలు పెరగవచ్చు, ఇది భారత్‌లో ఇన్‌ఫ్లేషన్‌కు కారణమవుతుంది. పాకిస్తాన్-అమెరికా బంధాలు బలపడతాయి, ఇరాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతాయి. బాలూచిస్తాన్ వంటి ప్రాంతాల్లో తిరుగుబాట్లు పెరిగే అవకాశం ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ 2.0 ప్రారంభించేందుకు అనువైన సమయం.ఈ చర్యలు మధ్యప్రాచ్య యుద్ధానికి దారితీయవచ్చనే ఆందోళనలు పెరుగుతున్నాయి. పాకిస్తాన్ ఈ నిర్ణయం తీసుకునేలా అమెరికా ఒత్తిడి చేసిందా అనేది ఇంకా స్పష్టంగా లేదు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

వీరిపై పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, ఈ ఇద్దరిని ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇంతకుముందు మరో ఐదుగురిపై వచ్చిన పిటిషన్లను స్పీకర్ కొట్టి పారేశారు. తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నానని.. తన వేతనం నుంచి ప్రతినెలా 5వేల రూపాయలు.. బీఆర్ఎస్ శాసనసభాపక్షం ఖర్చుల కోసం స్వీకరిస్తోందని స్పీకర్కి ఎమ్మెల్యేలు తెలిపారు. అంతేకాదు, తానెక్కడా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం నిబంధనలు ఉల్లంఘించలేదని స్పీకర్కి వివరణ ఇచ్చారు. గతేడాది నవంబర్ నెలలో ఈ కేసును విచారించింది సుప్రీంకోర్టు.. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి నాలుగు వారాల గడువు కూడా ఇచ్చింది. అనర్హత పిటిషన్లపై ఈలోపే నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ని ఆదేశించింది సుప్రీం కోర్టు. నవంబర్ వాయిదా తర్వాత మళ్లీ ఇప్పుడు సుప్రీంలో విచారణకు వచ్చింది. అయితే ఇప్పటికే, ఏడుగురు ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ క్లీన్చిట్ ఇవ్వడం.. ముగ్గురు ఎమ్మెల్యేలపై ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీంకోర్టు సీరియస్గా రియాక్ట్ అయ్యింది.

## పురపోరు

గ్రేటర్ హైదరాబాద్‌తో సహా కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, రామగుండం, మంచిర్యా ల, నల్గొండ, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లున్నాయి. వీటికి 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఎస్సి, ఎస్టిలకు రిజర్వేషన్‌లు ఖరారు చేయగా, బిసిలకు మాత్రం బిసి డెడికేటెడ్ కమిషన్ అందజేసిన నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారయ్యాయి. వీటిలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరే న్‌లో 300 వార్డులుండగా, ఇందులో ఎస్టిలకు 5 రిజర్వు చేయగా, 3 జనరల్, రెండు మహిళలకు కేటాయించారు.ఎస్టిలకు 23 రిజర్వు చేయగా ఇందులో 12 జనరల్, 11 మహిళలకు కేటాయించారు. బిసిలకు 122 రిజర్వు చేయగా, ఇందులో 61 జనరల్, 61 మహిళలకు కేటా ంచారు. అలాగే, కొత్తగూడెం కార్పొరేషన్‌లో 60 వార్డులుండగా ఎస్టిలకు 11, ఎస్సిలకు 12, బిసిలకు 7 రిజర్వ్ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ 60 వార్డులుండగా ఎస్టిలకు 3, ఎస్సిలకు 7, బిసిలకు 20 స్థానాలు రిజర్వు చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 66 వార్డులుం గా ఎస్టిలకు 2, ఎస్సిలకు 11, బిసిలకు 20 స్థానాలు రిజర్వు చేశారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో 60 వార్డులుండగా, ఎస్టిలకు 1, ఎస్సిల 5, బిసిలకు 24 కేటాయించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో 66 వార్డులుండగా ఎస్టిలకు 1, ఎస్సిలకు 7. బిసిలకు 25 కేటాయించారు. రామ ఒడం కార్పొరేషన్‌లో 60 వార్డులుండగా ఒకటి ఎస్టిలకు, 13 ఎస్సిలకు, 16 బిసిలకు కేటాయించారు. మంచిర్యాల కార్పొరేషన్‌లో 60 వార్డు ఒడగా, ఎస్టిలకు 1, ఎస్సిలకు 9, బిసిలకు 20 కేటాయించారు. నల్గొండ కార్పొరేషన్‌లో 48 వార్డులుండగా ఎస్టిలకు 1, ఎస్సిలకు 9, 20 బిసిలకు కేటాయించారు. మహబూబ్‌నగర్‌లో 60 వార్డులుండగా ఎస్టిలకు 1, ఎస్సిలకు 3, 26 బిసిలకు కేటాయించారు. సామాజిక వర్గాల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను మళ్లీ ప్రత్యేకంగా కొన్నింటిని మహిళలకు రిజర్వు చేశారు. 121 మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్ల సంఖ్య ఖరారు చేసింది. వీటిలో జనరల్ 3o, జనరల్ మహిళ 31, ఎస్టి జనరల్ 3, ఎస్టి మహిళ 2, ఎస్సి జనరల్ 9, ఎస్సి మహిళ 8, బిసి జనరల్ 19, బిసి మహిళ 19 స్థానాలను కేటాయించారు. మున్సిపాలిటీల వారీగా ఏ వార్డు ఎవరికి అన్నదానిపై ఈ నెల 17న రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు.

# టికెట్ నాకే కావాలి

- మున్సిపల్ ఎన్నికల్లో ఆశావదుల డిమాండ్
- అధికార పార్టీలో మంటలు రేపుతున్న టికెట్ల లొల్లి
- మరోవైపు బీఆర్ఎస్, బీజేపీ పొత్తుపై జోరుగా వార్తలు
- కొట్టిపారేసిన బీజేపీ.. స్పందించని బీఆర్ఎస్
- పొత్తువద్దంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు అల్టిమేటం
- టికెట్లు రాకపోతే పార్టీ మారుతామంటూ హెచ్చరికలు
- ఇంకా ఖరారుకాని రిజర్వేషన్లు.. ఆశావదుల్లో గుబులు
- సంక్రాంతి పూట కిలో మటన్, ఫుల్ బాటిల్ పంచిన ఆశావదులు




జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 16:

మున్సిపల్ ఎన్నికల వేళా ఆశావహుల డిమాండ్లతో పార్టీలు తలలు గోక్కుంటున్నాయి. ఎన్నికల్లో ఎలాగైనా సరే టికెట్లు తమకే కావాలంటూ ఆశావదులు డిమాండ్లు పెడుతున్నారు. అధికార పార్టీకే కాదు ప్రతిపక్షాలకూ ఈ పంచాయతీ కొరకగాని కొయ్యగా మారింది. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణంలోని 12 వార్డుల్లో ఇప్పటికే ఆశావహులు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాగా అధికార పార్టీ కాంగ్రెస్‌లో టికెట్ల లొల్లి మంటలు పెడుతోందనే చెప్పొచ్చు. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్‌కు ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతలు మంచి జోష్‌లో ఉన్నారు. అంతేకాదు యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే పావులు కదుపుతూ తమకే టికెట్ ఇవ్వలని స్థానిక ఎమ్మెల్యేతో పాటు ముఖ్య నేతల ఇళ్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. గతంలో యాదగిరిగుట్ట మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకున్నా అసెంబ్లీ ఎన్నికల సమయంలో మున్సిపల్ చైర్మన్ పార్టీ మారడంతో కాంగ్రెస్ వశమైంది. అయినా ఎలాగైనా గెలిచి యాదగిరిగుట్ట మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. అంతేకాదు గెలిచే అభ్యర్థులకే టికెట్లు ఇచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే తీవ్ర మంతనాలు జరుపుతున్నారు. కానీ అధికార పార్టీలో రోజురోజుకు ఆశావహులు ఎక్కువవుతుండడంతో ఏం చేయాలో తెలియక సీనియర్ నేతలు సతమతమవుతున్నారనే చెప్పాలి.

మరోవైపు యాదగిరిగుట్ట మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగరేయాలని గట్టి ప్రయత్నాలే చేస్తుందని, అవసరమైతే బీజేపీతో పొత్తు సైతం పెట్టుకునే అవకాశాలు ఉన్నాయని జోరుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పొత్తు లేదని బీజేపీ ప్రకటించినా బీఆర్ఎస్ మాత్రం ఎలాంటి ప్రకటన చేయకపోవడం విడ్డూరం. అయితే రెండు పార్టీల మధ్య పొత్తును ఆ పార్టీల నేతలు వద్దంటున్నారని సమాచారం. పొత్తు పెట్టుకుంటే టికెట్లు రావని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన తమకు అన్యాయం జరుగుతుందని, తమరిని కాదని పొత్తు పెట్టుకుంటే పార్టీలు మారి అభ్యర్థులను ఓడిస్తామని అల్టిమేటం జారీ చేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే సీపీఐతో కలిసి కాంగ్రెస్ పొత్తు పెట్టుకునే అవకాశాలు చాలానే తక్కువగానే కనిపిస్తున్నాయి. గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కలిసి పోటీ చేసిన రెండు పార్టీలు ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం కొంచం ఎడమొహం పెడమొహంగానే ఉన్నాయని చెప్పవచ్చు. సీపీఐ అడిగిన స్థానాలు ఇచ్చే యోచనలో కాంగ్రెస్ లేదని, అంతేకాకుండా సీపీఐతో పొత్తునే కాంగ్రెస్ నేతలు వద్దంటున్నారని, ఈ విషయంపై ఇప్పటికే ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు స్పష్టం చేసినట్టు సమాచారం. ఏదేమైనా పొత్తులు పొడుస్తాయో లేదో.. ఆశావహులకు టికెట్లు లభిస్తాయో లేదో కానీ ఎన్నికల వేడి మాత్రం కొనసాగుతూనే ఉంది. ఇంకా ఖరారు కాని రిజర్వేషన్లు..ఆశావహుల్లో గుబులు ఇదంతా ఒక ఎత్తు అయితే ఇంకా రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో ఆశావదుల్లో గుబులు మొదలైంది. గతానికి భిన్నంగా మున్సిపల్ చైర్మన్ సహా అన్ని వార్డుల్లో రిజర్వేషన్లు మారుతాయంటూ జోరుగా ప్రచారం జరుగుతుండడంతో అన్ని పార్టీల ఆశావదులు టెన్షన్‌లో ఉన్నారు. ఇన్నాళ్లు పెట్టిన ఖర్చులు వృథా అవుతాయనే భయం వెంటాడుతోంది. ఇప్పటికే తమకే టికెట్ లభిస్తుందని జోరుగా ప్రచారం చేసుకుంటున్నా రిజర్వేషన్ల మార్పు జరిగితే మాత్రం ఆశావదుల గుండె గుబేలు మనడం ఖాయం.

### సంక్రాంతికి మటన్, మందు..

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణంలోని పలువురు ఆశావదులు వార్డుల్లో మటన్, మందు పంపిణీ చేసినట్లు సమాచారం. పలు వార్డుల్లో ఒక్కో ఇంటికి కిలో మటన్, మందు బాటిల్, బాస్మతి రైస్ పంపిణీ చేసి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

# ధరణి స్కాం గుట్టు రట్టు

- ప్రభుత్వ ఖజానాకు 3.90 కోట్లు
- గండి కొట్టిన ముఠా ఆటకట్టు
- 1,080లావాదేవీల్లో అక్రమాలు
- మొత్తం 15 మంది నిందితులు అరెస్టు
- పరారీలో మరో తొమ్మిది మంది నిందితులు
- వివరాలు వెల్లడించిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్




జయభేరి, వరంగల్, జనవరి 16:

ధరణి,భూ భారతి రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండి కొట్టిన అంత రాష్ట్ర ముఠా గుట్టును వరంగల్ పోలీసులు రట్టు చేరారు. ఈ కుంభకోణానికి సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జనగామ, యాద్రి భువనగిరి జిల్లాల్లో జరిగిన ఈ భారీ మోసంలో ఇప్పటి వరకు 15 మంది నిందితులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సుమారు రూ.3.90 కోట్ల ప్రభుత్వ సొమ్మును పక్క దారి పట్టించినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితుల నుంచి పెద్ద మొత్తంలో నగదు, ఆస్తి పత్రాలు,ఎలక్ట్రానిక్ వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ సీపీ కలిపిన వివరాల ప్రకారం.. కుంభకోణంలో పసునూరి బస్వరాజు జెల్ల పాండు ప్రధాన నిందితులుగా ఉన్నారు. వీరిద్దరూ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆన్ లైన్ సర్వీస్ సెంటర్లను నిర్వహిస్తున్నారు. నిందితుల్లో ఒకడైన గణేష్ ఆన్ లైన్ సెంటర్ల నిర్వాహకులతో పరిచయం పెంచుకున్నాడు. రైతుల నుంచి రిజిస్ట్రేషన్ల కోసం పూర్తి స్థాయిలో నగదు వసూలు చేసేవాడు, చెల్లించాల్సిన మొత్తాన్ని ఎన్ఆర్ఐ ఖాతాల ద్వారా చెల్లిస్తానని నమ్మించేవాడు, వసూలు చేసిన డబ్బులో మీ సేవ నిర్వాహకులకు, మధ్యవర్తులకు కమిషన్లు ఇచ్చేవాడు.మిగిలిన మొత్తాన్ని నిందితులకు పంపేవాడు.

### వెబ్ సైట్ లో లోపాలే వారికి వరం

వెబ్ సైట్ లోని సాంకేతిక లోపాలను ఆసరాగా చేసుకుని నిందితులు ఈ దోపిడీకి పాల్పడ్డారు. పసునూరి బసవరాజు వెబ్ సైట్ లో 'ఇన్ స్పెక్ట్‌ఎలిమెంట్' వంటి అప్లికేషన్లు ఉపయోగించేవాడు. వీటి ద్వారా చలాన్ రుసుమును ఇష్టానుసారంగా తగ్గించేవాడు. అనంతరం ఆ చలాన్ ను మొబైల్ ద్వారా ఎడిట్ చేసి తిరిగి రైతులకు పంపేవాడు. ప్రభుత్వానికి తక్కువ మొత్తాన్ని చెల్లించి నకిలీ రశీదులు సృష్టించేవారు. ఈ నకిలీ పత్రాలను స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సమర్పించి రిజిస్ట్రేషన్లు పూర్తి చేసేవారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే అశతో ఈ మోసాలకు అలవాటు పడ్డారు.



### తొమ్మిది మంది నిందితులు పరారీలో

పోలీసులు అరెస్టు చేసిన వారిలో పసునూరి బసవరాజు, జెల్ల పాండు, మహేశ్వరం గణేష్, కుమార్ ఉన్నారు. జనగామకు చెందిన ఈగరాజులపాటి శ్రీనాథ్, యెనగందుల వెంకటేష్, కోదూరి శ్రావణ్ పట్టుబడ్డారు. కొలిపాక సతీష్ కుమార్, తడూరి రంజిత్ కుమార్, దుంపల కిషన్ రెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నారు. దశరథ మేఘావత్, నారా భాను ప్రసాద్, గోపగోని శ్రీనాథ్ అరెస్ట్ అయ్యారు. ఒగ్గు కర్ణాకర్,కమల్ల శివ కుమార్, ఆలేటి నాగరాజును పోలీసులు గుర్తించి రిమాండ్ కు తరలించారు. మరోవైపు ఈ కేసులో మరో తొమ్మిది మంది నిందితులు పరారీలో ఉన్నట్లు వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదును పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. బ్యాంకు ఖాతాల్లోని మరో రూ.లక్ష రూపాయలు సీజ్ చేశారు. సుమారు రూ.కోటి విలువైన అస్తి పత్రాలు, ఒక కారు, రెండు ల్యాప్ టాప్ లు జప్తు చేశారు.ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్, 17 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మొత్తం1,080 రిజిస్ట్రేషన్ పత్రాలకు సంబందించి నిందితులు ఈ మోసాలకు పాల్పడ్డారు. కుంభకోణానికి సంబంధించి పోలీసులు మొత్తం 22 కేసులు నమోదు చేశారు. ఈ ముఠా కేసు పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగాను డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పి పండరి చేతన్, జనగామ ఇన్స్పెకర్ సత్యనారాయణరెడ్డి. రఘునాథ్ పల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఎస్ఐలు, సిబ్బందిని వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రిత్ సింగ్ అభినందించారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది

- నలుమూలల మొదటి సమాచారం అందేది విలేకరులకు మాత్రమే
- జయభేరి మీడియా క్యాలెండర్ ను ఆవిష్కరించిన నాగులపల్లి గ్రామ సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి




జయభేరి, షాద్ నగర్, జనవరి 16 :

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని ఎక్కడ ఏం జరిగినా మొట్టమొదటి సమాచారం అందేది మీడియా వారికేనని నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో జయభేరి జర్నలిస్టు బన్నె శ్రీకృష్ణ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... ప్రపంచాన్ని రాణిస్తున్న ఏకైక రంగ మీడియా రంగమని నిజమైన సమస్యలను నిర్భయంగా రాసి ప్రజల సమస్యలను నెరవేరేవరకు ఎంతటి అధికారులనైనా నాయకులైన ప్రశ్నించే గలం ప్రశ్నించే గొంతుక మీడియా రంగందని అన్నారు. పూర్తి స్వేచ్ఛతో సమస్యలపై అందరిని సమానంగా చూస్తూ పార్టీలకతీతంగా వాస్తవాలను వార్తలుగా రాయాలని అన్నారు. తమ దృష్టికి గ్రామానికి సంబంధించిన ఏ సమస్యను తీసుకొచ్చిన సకాలంలో సమస్య పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని పరిపాలన విషయంలో ప్రజల సంక్షేమానికి స్వయంకృషితో అందరితో కలిసిమెలిసి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.



# వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా నేలంటి వెంకటేశ్వర్లు

జయభేరి, కొండమల్లేపల్లి :

మండల వాసవి క్లబ్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా నేలంటి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా మారం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మిరియాల నగేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కొండమల్లేపల్లి లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వాసవి క్లబ్ అధ్యక్షుడు నేలంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్ సేవా సంస్థల్లోనే ముందుందని సందర్భంగా ఆయన తెలియజేశారు. పేదవారికి చేయూతనివ్వడం అభాగ్యులకు అండగా నిలవడం మా లక్ష్యం అన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం, మహిళా ఆర్య వైశ్య సంఘం,యువజన ఆర్యవైశ్య సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భవనం పైనుంచి అన్నను తోసేసిన తమ్ముడు

- స్థానికులు ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమద్యంలోనే ప్రాణాలు కోల్పోయిన అన్న



జయభేరి, ఉప్పల్, జనవరి 16 :

మత్తులో ఎంత దారుణానికైనా ఒడిగడతారు. అలాంటి దారుణమైన ఘటనే నగరంలో చోటు చేసుకుంది. మద్యం గ్లాస్ కోసం అన్నను తమ్ముడు చంపిన ఘటన నాచారం పిఎస్ పరిధిలో జరిగింది. అర్థరాత్రి మద్యం తాగే క్రమంలో గ్లాస్ గురించి అన్నదమ్ముల మధ్య గొడవ జరిగింది. దీంతో మూడంతస్తుల భవనం పైనుంచి అన్నను తమ్ముడు తోసేశాడు. ఇది గమనించిన స్థానికులు అన్నను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. కానీ, మార్గమద్యంలోనే అతడు ప్రాణాలు కోల్పోయాడు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. మద్యం తాగడం ఆరోగ్యానికి హానికరం అని చెబుతున్నా.. చాలా మంది ఆ విషయాన్ని పెడచెవిన పెడుతుంటారు. ముఖ్యంగా కొందరు మద్యం సేవించి ఎలా ప్రవర్తిస్తారో వారికే తెలియదు.



# సీఎం ఆర్ ట్రోఫీ క్రికెట్ పోటీలు ప్రారంభం

- పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి
- గ్రామీణ ప్రాంత యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలి - ఎమ్మెల్యే మల్లారెడ్డి

జయభేరి, శామీర్ పేట్ :

గ్రామీణ ప్రాంతాల యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆలియాబాద్ మరియు యాడారం గ్రామాలలో క్రికెట్ మైదానంలో జరుగుతున్న సీఎం ఆర్ ట్రోఫీ క్రికెట్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువకుల్లో ఎంతగానో క్రీడా నైపుణ్యం ఉంటుందని, ఈ పోటీలు నిర్వహించడం వల్ల వారిలో దాగిఉన్న క్రీడా ప్రతిభ వెలికి తీయవచ్చునన్నారు. అదేవిధంగా క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు పెంపొదడంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు చందుపట్ల విష్ణు వర్ధన్ రెడ్డి, జాం రవి, కృపాకర్ రెడ్డి,సింగం ఆంజినేయులు, మాజీ ఎంపీటీసీ నాగరాజు,వంగ వెంకట్ రెడ్డి,మధుకర్ రెడ్డి, అనిల్ రెడ్డి స్థానిక నేతలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన ఉపసర్పంచ్



జయభేరి, తుర్కపల్లి, జనవరి 16 :

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఆకుల చంద్రమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబ సభ్యులను ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా దశదినకర్మకు అవసరమైన 50 కిలోల బియ్యము, కిరాణా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ తనకు తోచిన సహాయ సహకారాలను నిరంతరం అందజేస్తామని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మండలం కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్, పాముల రాజు, కోట జహంగీర్, బొల్లారం జగదీష్, బండారి శ్రీను, రొయ్యల మధు, సోమల్ల గణేష్, తరుణి శ్రీహరి, పట్నం గోపాల్, జివిలికపల్లి రాములు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంటును నిర్వహించిన సర్పంచ్



జయభేరి, తుర్కపల్లి, జనవరి 16 :

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం గ్రామ యువకులకు క్రికెట్ టోర్నమెంటును సర్పంచ్ బొత్త రాములు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, వార్డు సభ్యులు గడిపే నరసింహులు, సాగర్ల ఎల్లేష్, జింకల అలివేలు ఎల్లేష్, కలకుంట్ల రజిత సత్యనారాయణ, జింకల శిరీష శ్రీశైలం, మాడిశెట్టి మహేందర్, రమణ బోయిన చందు, గ్రామస్తులు శాప పెద్దగొల్ల కిష్టయ్య, గడిపే ఇస్తారి, గడిపే విజయ్, రమణ బోయిన శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే యువకులకు మానసిక ఉల్లాసం కలుగుతుంది



జయభేరి, తుర్కపల్లి, జనవరి 16 :

క్రీడలతోనే యువకులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువకుల కోరిక మేరకు సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటును ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ తాకియోద్దీన్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతోనే శారీరక దారుఢ్యం పెరుగుతుంద,ని క్రీడలతో మంచి ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# రాత్రి పూట తాళాలు వేసిన ఇల్లులే టార్గెట్

- బంగారం వెండి ఆభరణాలు దొంగిలించిన అంతారాష్ట్ర ముఠాను అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు

జయభేరి, షాద్ నగర్, జనవరి 16 :

తాళాలు వేసిన ఇల్లే టార్గెట్ గా చేసుకుని బంగారు వెండి ఆభరణాలు దొంగిలించిన అంతరాష్ట్ర బుట్ట దొంగలను అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు. కేసు ఫిర్యాదారుడు వన్నాడ అశోక్ గౌడ్, నివాసం గంజ్ రోడ్, షాద్ నగర్ తేదీ డిసెంబర్ 2025 రోజు సాయంత్రము 5:30 గంటలకు ఫిర్యాదారుడు తన ఇంటికి తాళము వేసి అత్తయ్యకు ఆరోగ్యం బాగాలేనందున ట్రీట్మెంట్ నిమిత్తము హైద్రాబాద్ కు తీసుకొని వెళ్ళాడు. తిరిగి మళ్ళీ డిసెంబర్ 23న 2025 నాడు వచ్చి చూసుకోగా ఇంటి తాళము బద్దలు కొట్టి ఇంట్లోనీ కబోర్డ్ అందులో ఉన్న బంగారు వస్తువులు (ఐదు లక్షల) 5,00,000/నగదు కనిపించలేదు అని ఫిర్యాదారుడు షాద్ నగర్ పోలీసు స్టేషన్ కి వచ్చి తేదీ డిసెంబర్ 23, 2025 నాడు ఫిర్యాదు చేయగా ఇట్టి విషయంలో షాద్ నగర్ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది.

కేసు దర్యాప్తు లో బాగంగా తేదీ జనవరి 15 2026 నాడు ఇట్టి కేసును షాద్ నగర్ పోలీసు కేసును ఛేదించి నిందితుడు అయిన అశోక్ కులకర్ణి సచిన్ మన్నేను అరెస్టు చేసి విచారించగా నిందితుడు రాత్రి పూట పుట తాళాలు వేసిన ఇండ్లను చూసి చుట్టుపక్కల ఎవరు లేనిది చూసి అట్టి ఇండ్ల యొక్క తాళములను విరగొట్టి ఇండ్లలలో నుండి విలువైన వస్తువులు దొంగలించుకొని పారిపోతాను అని నేరాన్ని ఒప్పుకునాడు. అదుపులోకి తీసుకున్న నిందితుని వద్ద నుండి షాద్ నగర్ పోలీసులు షాద్ నగర్ కేసుకు సంబంధించిన ఒక గోల్డ్ చైన్,ఒక జత బంగారు చెవుల కమ్మలు, బంగారు ఉంగరాలు 3 ,నిందితుని వద్ద నుండి స్వాదీనపర్చుకొని నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనది.




## నిందితుడు పై గతంలో కేసులు..

మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దాదాపు 300 పైగా ఇళ్ల దొంగతనం కేసులు ఉన్నాయి అని విచారణలో తేలిందని అన్నారు. షాద్ నగర్ సి.హెచ్. శిరీష, షాద్ నగర్ ఎసిపి లక్ష్మి నారాయణ, పర్యవేక్షణలో, కె. విజయ్ కుమార్ ఇన్.స్పెక్టర్ ఆధ్వర్యంలో కేసు విచారణాదికారి, ఎస్. డిఐ, వెంకటేశ్వర్లు క్రైమ్ డిఎస్ఐ. జి. శివ రెడ్డి, క్రైమ్ టీం.. రవీందర్, మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు, సంతోష్, కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించారు. కేసు విషయంలో పోషించిన వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుంది అని సిఐ విజయ్ కుమార్ ప్రకటనలో తెలిపారు.



## ప్రెస్ క్లబ్ టీం విజయం

జయభేరి, మేడ్చల్ :

సీఎంఆర్ క్రికెట్ టోర్నీ ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని బర్మాజిగూడలో గల యుక్త క్రికెట్ గ్రౌండ్ లో శుక్రవారం రోజు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి ప్రారంభించారు. మేడ్చల్ ప్రెస్ క్లబ్, పొలిటికల్ లీడర్స్ టీమ్ ల మధ్య క్రికెట్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. మొదట పొలిటికల్ లీడర్స్ టీం టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. 8 ఓవర్ల మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన మేడ్చల్ ప్రెస్ క్లబ్ టీం 5 వికెట్లు కోల్పోయి 60 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య చేదనలో పొలిటికల్ లీడర్స్ టీం 8 ఓవర్లలో 40 పరుగులు చేసి 6 వికెట్లు కోల్పోగా. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ లో మేడ్చల్ ప్రెస్ క్లబ్ టీం 18 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి క్రికెట్ టోర్నీలో కేవలం గెలుపు ఓటములు మాత్రమే కాకుండా మంచి స్నేహపూర్వకమైన వాతావరణం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, మేడ్చల్ పొలిటికల్ లీడర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- 10 వేల మందికి అన్నదానం



జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపల్ కార్యాలయం పరిధి ఘనపూర్ లోని శ్రీశ్రీశ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన జాతరలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి విశేషస్పందన లభించింది. మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో దాదాపు పదివేల మంది పాల్గొని భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం సైతం శ్రీశ్రీశ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతరలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. గత 25 సంవత్సరాల నుంచి వెళ్లి జాతరలో మేమే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని తన తండ్రి అయిన మాజీ సర్పంచ్ చిలక రాజు అన్నదానం చేసేవారని ఆయన దారిలో తాను సైతం చేస్తున్నానని మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ తెలిపారు.

## తాటి కోల్ గ్రామంలో ముగ్గుల పోటీలు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండలం తాటు కోల్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించినారు. ముగ్గుల పోటీలలో న్యాయ నిర్నేతలగా స్కూల్ హెడ్మాస్టర్ తిరుమల టీచర్ దేవరకొండ వాసవి వనిత క్లబ్ కోశాధికారి ఆలంపల్లి శిరీష న్యాయ నిర్ణేతలగా బాధ్యత వహించినారు. ప్రతిభ కనబరిచిన ముగ్గులు వేసిన వారిని గెలుపొందిన అభ్యర్థులుగా ప్రకటించినారు. ఈ కార్యక్రమంలో మాజీ జేడీ పీటీసీ అరుణ సురేష్ గౌడ్ సర్పంచ్ చల్మల విజయ్, ఉప సర్పంచ్ మరుపాకుల సురేష్, మాజీ కౌన్సిలర్ కొండ్ర మల్లీశ్వరి, కొండ్ర శ్రీశైలం యాదవ్, పాలకూర్ల శివ లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, ఆంజనేయులు,అశోక్,ఆంజనేయులు ,మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్స్ భవన నిర్మాణ నిధికి విరాళం




జయభేరి, దేవరకొండ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సేవాసదనం మొదటి అంతస్తు నిర్మాణ నిధికి పి జె శాంసన్మదుబాల రిటైర్డ్ దంపతులు ఈ రోజు జరిగిన సమావేశం నందు అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కోశాధికారి పంగునూరు లింగయ్య, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్యలకు రూ. 10,116లు విరాళం అందజేసినారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మోటమర్రి పురుషోత్తం, జంపాల యాదగిరి మాట్లాడుతూ దాత శాంసన్ విరాళం అందజేసిన సందర్భంగా వారిని ప్రశంసించినారు. శాంసన్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, రాష్ట్ర సభ్యులు జగపతి రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తాడిశెట్టి సుదర్శన్, బొలుసాని సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుమ్మడవల్లి కోటయ్య, అస్సం పాండరయ్య, శ్రీనివాసులు, తాడూరు సత్యనారాయణ, సల్వాది పెద్దులు, అలంపల్లి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.



## ఏడుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్చిట్

- కేటీఆర్ మండిపాటు

జయభేరి, హైదరాబాద్ :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోషల్ మీడియా వేదికగా ఏడుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్చిట్ ఇవ్వడంపై మండిపడ్డారు కేటీఆర్. పార్టీ మారినట్టు కళ్ల ముందు సాక్ష్యాలు కనిపిస్తున్నా, ఆధారాలు లేవనడం శాసనసభను అవమానించడమేన్నారు. స్పీకర్ వ్యవస్థను భ్రష్టుపట్టించిన కాంగ్రెస్ పార్టీ, తన దిగజారుడుతనాన్ని మరోసారి చాటిచెప్పిందన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉపఎన్నికలకు వెళ్లేందుకు.. కాంగ్రెస్ భయపడుతోందనేది స్పీకర్ తీర్పుతో తేలిపోయిందని అన్నారు. ప్రజాతీర్పును అవమానించిన జంప్ జిలానీలకు, వారికి కండువాలు కప్పిన వాళ్లకు బుద్ధి చెప్పేవరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందన్నారు కేటీఆర్.

## సొంత గ్రామంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య వీరంగం

- ఉప సర్పంచ్ బేగరి రాజు పై దాడి చేసిన ఎమ్మెల్యే, ఆయన అనుచరులు
- సర్పంచ్ ఎలక్షన్లో సొంత గ్రామంలో తను నిలబెట్టిన అభ్యర్థి ఓటమి జీర్ణించుకోలేక ఇవన్నీ చేస్తున్నాడని బాధితులు ఆరోపణ
- తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బ్యానర్లు చించివేత

జయభేరి, చేవెళ్ల :

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎలక్షన్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత గ్రామంలో ఆయన నిలబెట్టిన అభ్యర్థి రవీందర్ రెడ్డి పైన అనంతరాములు అనే వ్యక్తి భారీ మెజారిటీతో గెలవడం ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇప్పటికి జీర్ణించుకోలేకపోతున్నారు. గెలిచిన వ్యక్తి ఇటీవల చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్చ, మాజీ ఎమ్మెల్సీ యాదిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అప్పటినుండి సర్పంచ్ అనంతరాములు మరియు ఉప సర్పంచ్ బేగరు రాజు మరియు కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తల పైన అనునిత్యం ఏదో ఒక విధంగా రెచ్చగొడుతూ వారితో గొడవ పడుతూ గ్రామంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా చింతల్ పేట్ గ్రామంలో సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బ్యానర్లు వేయించారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని బ్యానర్లను ఎమ్మెల్యే దగ్గరుండి చించి వేశారు. ఉప సర్పంచ్ బేగరు రాజుకు ఫోన్ చేసి లంజాకొడక అనిసంబోధిస్తూ ఇష్టం వచ్చినట్లు పెట్టి ఎక్కడున్నా ఉన్న దగ్గర రావాలని చెప్పేసి పిలిపించుకున్నారు. తరువాత ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అందరు కలిసి ఉప సర్పంచ్ రాజు పైన అదే విధంగా సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన దాడి చేసారు. రు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తీ ఇలాంటి చిల్లర పనులు చేయడం చాలా సిగ్గు చేటు అని సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

## బైకును వేగంగా ఢీ కొట్టిన లారీ

జయభేరి, నాగర్ కర్నూల్ :

వెల్దండ మండలం పెద్దాపూర్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు, బైకును లారీ వేగంగా ఢీ కొట్టింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. బస్సులో ప్రయాణిస్తున్న పదిమందికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జయభేరి ప్రింట్ మీడియా 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- నాగులపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ
- ప్రజల సమస్యలపై నిజమైన వాస్తవమైన వార్తలు రాస్తున్న జయభేరి యువ జర్నలిస్ట్ బన్నె శ్రీకృష్ణ
- నాగులపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



జయభేరి, షాద్ నగర్, జనవరి 16 :

ప్రజల సమస్యల కోసం నిరంతరం పనిచేసే రంగ మీడియా రంగమని నాగులపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఎక్కడ ఏం జరిగినా వెంటనే సమాచార అందజేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల సమస్యలు నెరవేరేవరకు వాస్తవాలను రాసే రంగం మీడియా రంగం అని అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో 2026 జయభేరి దినపత్రికను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... జయభేరి జర్నలిస్టు బన్నె శ్రీకృష్ణ మీడియా రంగంలో చురుకైన పాత్రను పోషిస్తూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల సమస్యలను నిరంతరం అధికారులకు నాయకులకు లిఖితపూర్వకంగా వ్యక్తపరుస్తూ ప్రజల సమస్యలు నెరవేర్చే వరకు కలాన్ని గళంగా ప్రజల పక్షాన వాస్తవాలు రాస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నందిమల రాములు గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గడిగెల పాండుగౌడ్, సీనియర్ నాయకులు... నరసింహ చారి, కంది ఆంజనేయులు, తూర్పాటి వెంకటేష్, నరసింహా రెడ్డి, ఏ. రవీందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, బి.దర్శన్ రెడ్డి, సునుగంటి మహేందర్ రెడ్డి, జి. నర్సింహులు గౌడ్ ,బి.శేఖర్ గౌడ్, శంకరయ్య, వి.యాదయ్య, ఎం. శంకరయ్య, వై .వెంకటయ్య, వార్డు సభ్యులు.. వానరాశి స్వామి, బౌరయ్య, బి. రమేష్, వై కుమార్, శివకుమార్, రాఘవేందర్, సతీష్ రెడ్డి, హనుమంతు, అంజి, దాసు, సంపత్ కుమార్, రామకృష్ణ, శివ, నరేష్, ఎం శ్రీకాంత్. గోపిరెడ్డి, సాయినాథ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతోనే ప్రజలందరికీ సన్న బియ్యం సాధ్యం

- ప్రజాపాలనలో ప్రతి ఇంట వెలుగులు
- నాగులపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



జయభేరి, షాద్ నగర్, జనవరి 16 :

ప్రజాపాలనలో ప్రజల కోసం అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నాగులపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం నాగులపల్లి గ్రామంలోనీ చౌకధార దుకాణం ఆవరణలో రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జనపనార ద్వారా తయారుచేసిన సన్న బియ్యం బ్యాగులను కాంగ్రెస్ నాయకులు, డీలర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధించడంలో భాగంగా ఇదొక కీలకమైన నిర్ణయం అని ప్రజా ప్రభుత్వం ఏది చేసినా అటు ప్రజలు ఇటు పర్యావరణం ఆరోగ్యం అన్నింటిని దృష్టిలో ఉంచుకొని గొప్ప నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అన్ని సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని అన్నారు. ప్రజలు ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛపూరితమైన జీవితాన్ని గడపాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని దానికో సమే ప్రతి కాంగ్రెస్ నాయకులు ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నందిమల రాములు గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గడిగెల పాండుగౌడ్, సీనియర్ నాయకులు... నరసింహ చారి, కంది ఆంజనేయులు, తూర్పాటి వెంకటేష్, నరసింహా రెడ్డి, ఏ. రవీందర్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, బి.దర్శన్ రెడ్డి, సునుగంటి మహేందర్ రెడ్డి, జి. నర్సింహులు గౌడ్ ,బి.శేఖర్ గౌడ్, శంకరయ్య, వి.యాదయ్య, ఎం. శంకరయ్య, వై .వెంకటయ్య, వార్డు సభ్యులు.. వానరాశి స్వామి, బౌరయ్య, బి. రమేష్, వై కుమార్, శివకుమార్, రాఘవేందర్, సతీష్ రెడ్డి, హనుమంతు, అంజి,దాసు, సంపత్ కుమార్, బి.శ్రీను రామకృష్ణ, శివ, నరేష్, ఎం శ్రీకాంత్. గోపిరెడ్డి, సాయినాథ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లతో కొట్టి చంపేస్తారా...

జయభేరి, గుంటూరు, జనవరి 16

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, సొంత గ్రామానికి వెళ్లిన వ్యక్తిని చంపడం ఏంటని ప్రశ్నిస్తూనే.. ముఖ్యమంత్రి చంద్రబాబును పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. "మీరు (చంద్రబాబు) పాలించడానికి అసలు అర్హులేనా? కేవలం రాజకీయ కక్షలతో ఇంకెంత మంది ప్రాణాలను బలితీసుకుంటారు?" అని నిలదీశారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా 'రెడ్బుక్ రాజ్యాంగం', 'పొలిటికల్ గవర్నెన్స్' అనే ముసుగులో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ కక్షల పాలన ఫలితంగానే గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త, పేద దళితుడైన మందా సాల్మన్ హత్యకు గురయ్యారని, ఈ ఘటనపై మీరు ఏం సమాధానం చెప్తారని జగన్ ప్రశ్నించారు.

అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూడ్డానికి సాల్మన్ సొంత గ్రామానికి వెళ్తే ఇనుప రాడ్లతో కొట్టి హత్యచేస్తారా అని జగన్ మండిపడ్డారు. పైగా హత్యకు గురైన సాల్మన్పైనే తప్పుడు ఫిర్యాదు పెట్టిస్తారా అని ప్రశ్నిస్తూ, ఇలాంటి దారుణాలు చేయడానికా మీరు అధికారంలోకి వచ్చింది అని ధ్వజమెత్తారు. ఈ ఘటన ముమ్మాటికీ వైయస్సార్సీపీని భయపెట్టడానికి, కట్టడిచేయడానికి మీరు, మీ పార్టీవారు, మరియు కొంతమంది పోలీసుల ద్వారా చేయిస్తున్న రాజకీయ హింసాత్మక దాడుల పరంపరలో భాగమేనని జగన్ ఆరోపించారుప్రజాస్వామ్యానికి విరుద్ధంగా అజమాయిషీ చెలాయిస్తూ, ఊళ్లో తమకు గిట్టని వారు ఉంటే చంపేస్తామని మీ వాళ్లు, మీ ఎమ్మెల్యే, మీ పోలీసులు బెదిరిస్తుండటంతో పిన్నెల్లి గ్రామం నుంచి వందలకొద్దీ వైయస్సార్ కార్యకర్తల కుటుంబాలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని జగన్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసింది మొదలు ఇదొక్కటే కాదు, పల్నాడు సహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని, ఇంత జరుగుతున్నా సిగ్గులేకుండా మారణకాండను ప్రోత్సహిస్తున్నారని ఆయన విమర్శించారు. పౌరులకు రక్షణ కల్పించడం, వారు స్వేచ్ఛగా జీవించేలా చూడటం మీ బాధ్యత కాదా అని మరోసారి ప్రశ్నించారు.

# సీఎం చేతుల మీదుగా 362 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు



- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- జనవరి 19న మేడారం అభివృద్ధి పనులు సీఎం ప్రారంభిస్తారు
- సీఎం పర్యటనపై పత్రిక సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి

**జయభేరి, ఖమ్మం, జనవరి 16:**

పాలేరు నియోజకవర్గంలో 362 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుక్రవారం మద్దులపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనపై మీడియా సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం పరిధిలోని మద్దులపల్లిలో జెఎన్టియు కళాశాల భవన నిర్మాణానికి, మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ కు శంకుస్థాపనలు, నూతన మార్కెట్ యార్డు, కూసుమంచి లో 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్ ఆవిష్కరణ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం జనవరి 18న ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరుగుతుందని అన్నారు. సీఎం పర్యటనలో డిప్యూటీ సీఎం, ఇంచార్జీ మంత్రి శ్రీహరి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజ నర్సింహాతో పాటు తాను పాల్గొంటారని తెలిపారు. 362 కోట్ల రూపాయల విలువ గల అభివృద్ధి పనులకు పాలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక కార్పొరేషన్, 6 మున్సిపాలిటీలకు సంబంధించిన రాబోయే మున్సిపల్ ఎన్నికల కోసం ముఖ్య కార్యకర్తలతో సీఎం సమావేశం నిర్వహిస్తారని, డివిజన్లు మున్సిపల్ వార్డులకు సంబంధించి ముఖ్యమైన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల మధ్యలో తిరుగుతూ వారి కష్టాలు తొలగించే విధంగా ప్రత్యక్షంగా ప్రజల పక్షాన నిలబడి వారికి మంచి జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల ప్రచారంతో పాటు ఉమ్మడి జిల్లాల వారీగా పరిస్థితులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికల కోసం తాము పని చేయమని, ఇందిరమ్మ ఇండ్లను ఎన్నికల కోసం ప్రారంభించలేదని, అర్హులైన లబ్ధిదారులు అందరికీ అందిస్తామని అన్నారు. బొమ్మలు చూపే ప్రభుత్వం కాదని, ప్రజాప్రభుత్వం అని, తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేసే ప్రభుత్వం అని, కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల కార్యక్రమానికి కూడా ముఖ్యమంత్రి హాజరవుతారని మంత్రి తెలిపారు.

మేడారంలో జనవరి 28 నుంచి జనవరి 31 వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతుందని, ప్రతి రెండు సంవత్సరాలకు జాతర జరగడం సర్వ సాధారణం అని, ఈ సారి జరిగే జాతరకు ప్రత్యేకత ఉందని, ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అక్కడ కాకతీయుల రాతి కట్టడాల తరహాలో సుందరీకరణ, శాశ్వత రాతి కట్టడాలను అద్భుతంగా నిర్మించామని అన్నారు. పూజారుల సూచనల ప్రకారం జనవరి 19న మేడారం అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని, జనవరి 18న సాయంత్రం మేడారంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం జరుగుతుందని అన్నారు. కుంభమేళా తరహాలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార భాగస్వామి వేధింపులతోనే నా తండ్రి ఆత్మహత్య




- నిందితుడిపై చర్యలు తీసుకోవాలని కుమారుడి డిమాండ్
- దేవరకొండ పోలీసుల తీరుపై బాధితుల ఆవేదన

**జయభేరి, దేవరకొండ :**

తన తండ్రి ఆత్మహత్యకు వ్యాపార భాగస్వామి చేసిన ఆర్థిక మోసాలు, వేధింపులే కారణమని బాధితుడి కుమారుడు అజయ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తన కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని వివరించారు. అజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తన తండ్రి నయన్ భాస్కర్ గత మూడు దశాబ్దాలుగా మార్పాకుల కుటుంబంతో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు. గత 11 ఏళ్లుగా అశోక్ గౌడ్‌తో కలిసి ఫెర్టిలైజర్ షాపును నడుపుతున్నారు. తన తండ్రి చిట్టీల వ్యాపారం ద్వారా సంపాదించిన సొమ్మునంతా సదరు దుకాణంలోనే పెట్టుబడిగా పెట్టారు. అయితే, గత కొంతకాలంగా వ్యాపార లెక్కల విషయంలో అశోక్ గౌడ్ మోసం చేస్తున్నారని, అసలు పెట్టుబడి అడిగితే ఇవ్వకుండా మానసికంగా వేధించారని అజయ్ ఆరోపించారు. సూసైడ్ నోట్ ఉన్నా చర్యలు శూన్యం వేధింపులు భరించలేక తన తండ్రి ఫెర్టిలైజర్ షాపులోనే ఆత్మహత్య చేసుకున్నారని, చనిపోయే ముందు నా చావుకు మార్పాకుల అశోక్ గౌడ్ కారణం అని తండ్రి రాసిన లేఖను అజయ్ మీడియాకు చూపారు. ఇంతటి స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యవర్తిత్వం వహిస్తామని నమ్మించిన సురేష్ గౌడ్ వంటి వారు కూడా తమను మోసం చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిందితుడిని కఠినంగా శిక్షించాలని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# కాకా వెంకటస్వామి మెమోరియల్ T20 లీగ్




- కాకా వెంకటస్వామి మెమోరియల్ T20 లీగ్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, TGIIC చైర్‌పర్సన్ నిర్మల జగ్గా రెడ్డి

**జయభేరి, సంగారెడ్డి :**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (TGIIC) చైర్‌పర్సన్ నిర్మల జగ్గా రెడ్డితో కలిసి, కాకా వెంకటస్వామి మెమోరియల్ T20 క్రికెట్ లీగ్‌లో భాగంగా ఆదిలాబాద్ - ఖమ్మం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌ను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సంగారెడ్డి జిల్లా - సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని చిమల్దారి కోనాపూర్ గ్రామంలో ఉన్న క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతలో క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, ఆరోగ్యకరమైన పోటీ భావన పెంపొందుతాయని తెలిపారు.

అలాగే, తెలంగాణ వ్యాప్తంగా జిల్లా స్థాయి క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ, టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. కాకా వెంకటస్వామి మెమోరియల్ T20 లీగ్ యువతను క్రీడల వైపు ఆకర్షించి రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ, పాల్గొంటున్న అన్ని జట్లకు, ఆటగాళ్లకు ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, TGIIC చైర్‌పర్సన్ నిర్మల జగ్గా రెడ్డి గార్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అధికారులు, నిర్వాహకులు, ఆటగాళ్లు, క్రీడాభిమానులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీడలేక.. సెలవిక...

- చిన్ననాటి మిత్రుడి మరణం తట్టుకోలేక...
- కన్నీటి పర్యంతమైన ఆప్త మిత్రులు...
- స్నేహబంధంను చాటిన దేవి లక్ష్మీనరసయ్య..
- బరువెక్కిన గుండెలతో పాడే మోసి... వీడ్కోలు పలికి...

**జయభేరి, కమాన్ పూర్ :**

చిన్ననాటి మిత్రుడి మరణం... వారందరిని కలిచి వేసింది... అర్ధంతరంగా తమ నుంచి శాశ్వతంగా దూరం కావడం ఆ స్నేహితుల హృదయాలను బరువెక్కించింది..

ఐదు దశాబ్దాల ఆ స్నేహబంధంలో ఒకరు హఠాత్తుగా వెళ్లిపోవడం తీరని దుఃఖం మిగిల్చింది.. కన్నీటి పర్యంతమైన ఆ ఆప్తమిత్రులు అన్నీ తామై కడవరకు సాగనంపిన సంఘటన పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో పలువురి హృదయాలను కలిచివేసింది. స్నేహమంటే వీరిదే అన్న మాట అంతటా వినిపించింది. బరువెక్కిన గుండెలతో చిన్ననాటి మిత్రుడు భౌతికకాయంను భుజాన మోసి న మిత్రుడు దేవి లక్ష్మి నరసయ్య పలువురికి ఆదర్శంగా నిలిచాడు.

బసంత్ నగర్ కు చెందిన దేవరకొండ ప్రకాష్ అనే వ్యక్తి బుధవారం హఠాత్తుగా మరణించాడు. ఇది విన్న చిన్ననాటి మిత్రులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యారు. అతని జ్ఞాపకాలు గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. తమ చిన్ననాటి స్నేహితుడు మరణం వృధా కాకూడదనిభావించారు.

మరణంలోనూ మహోపకారం చాటాలని కుటుంబ సభ్యులను ఒప్పించి మిత్రుడి నేత్రాలను దానం చేసి మరో ఇద్దరు అందులకు వెలుగును ప్రసాదించారు. అయితే ప్రకాష్ భౌతికకాయంను బసంత్ నగర్ కు తీసుకురాగా మృతదేహంను ఇంటిలోకి రానీయకుండా తన తమ్ముడి ఇంటి యజమాని ఆక్షేపించారు. దీంతో స్నేహితులే మరొక ఆశ్రయం చూపించి అప్పటికప్పుడు తాత్కాలికంగా ఆర్థిక సహాయం అందించి దగ్గరుండి దహన సంస్కారాలు పూర్తి చేశారు.



# తుర్కపల్లి మండల విద్యాధికారిగా మంజూష రాణి

**జయభేరి, తుర్కపల్లి, జనవరి 16 :**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుల్లెల మంజూష రాణి మండల విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను శుక్రవారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో స్వీకరించారు. ఈ సందర్భంగా పలు యూనియన్ మండల బాధ్యులు పాల్గొని నూతన ఎంఈఓ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల విద్యా వ్యవస్థను మరింత ప్రతిష్ట చేయు మండలాన్ని విద్యారంగంలో ప్రముఖ స్థానం ఉండేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు మండల అధ్యక్షుడు బాసెట్టి విష్ణు, ప్రధాన కార్యదర్శి సంకేపల్లి సంపత్ రెడ్డి, డిటిఎఫ్ మండల అధ్యక్షుడు చిందం మహేష్, ప్రధాన కార్యదర్శి కర్రే శ్రీశైలం, కాటబత్తిని అంబదాసు, ఎంఆర్సి సిబ్బంది శ్రీనివాస్, నవిత, జహంగీర్ పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దొంగల హల్‌చల్

- 12 ఇళ్లలో చోరీ




**జయభేరి, మేడిపల్లి :**

హైదరాబాద్ శివారులోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చెంగిచెర్ల ప్రాంతంలో దొంగలు బీభత్సం సృష్టించారు. గురువారం అర్ధరాత్రి కార్లలో వచ్చిన గుర్తుతెలియని దుండగులు పక్కా ప్రణాళికతో ఏకంగా 12 ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. చేతుల్లో కత్తులు పట్టుకుని పరిసరాల్లో తిరుగుతూ స్థానికులను భయాందోళనకు గురి చేసే విధంగా దుండగులు బంగారం,నగదుతో పరారైనట్లు సమాచారం.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ ఘటన స్థలంలో ఆధారాలు సేకరిస్తోంది.

# మంత్రి వివేక్ వెంకట స్వామిని నిలదీసిన మహిళలు

**జయభేరి, మంచిర్యాల ;**

మంత్రి వివేక్ వెంకటస్వామిని మహిళలు నిలదీసారు. చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డులో త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని.. వెంటనే త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని మంత్రిని నిలదీసారు.



# ముగ్గుల పోటీలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతుల ప్రధానం

**జయభేరి, కొండమల్లెపల్లి :**

కొండమల్లేపల్లి మండలం చెన్నారం గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు, చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్ నాయక్ పాల్గొని గెలుపొందిన విజేత లకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజల జీవితాల్లో నిత్యం ఆనంద కాంతులు విరిసిల్లాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఈ పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సుఖశాంతులు, సౌభ్రాతృత్వం, సౌభాగ్యం వెల్లివిరియాలని ప్రార్థించారు.అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు,పెద్దఎత్తున మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**జయభేరి, శామీర్ పేట్ :**

మూడు చింతపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన చలం బాలేష్ శుక్రవారం అకాలంగా మృతి చెందారు. కాగా మృతుని కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో విషయం తెలుసుకున్న మూడుచింతలపల్లి మున్సిపాలిటీకి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ జాం రవి బాలేష్ నివాసానికి వెళ్లి ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల ఖర్చు నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. బాలేష్ మృతి బాధాకరం అని భవిష్యత్ లో వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 16 :**

తుర్కపల్లి మండలం చిన్నలక్ష్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య సహకారంతో ముద్రించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ను ఆవిష్కరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 16 :**

తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలో నూతన సంవత్సర క్యాలెండర్ను సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించి గ్రామంలో పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ కరపత్రాలు పంపిణీ



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ చౌరస్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ, 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయస్థాయిలో ముగింపు బారి బహిరంగ సభ ఈనెల 18న ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా ఉప్పల్ చౌరస్తా ప్రధాన బస్టాండ్ ల వద్ద కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం సిపిఐ ఉప్పల్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి t.సత్యప్రసాద్ నాయకత్వంలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, రాష్ట్ర సమితి సభ్యులు d. దామోదర్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, సీనియర్ నాయకులు పి రామ్ నారాయణ, బొడ్డుపల్లి కృష్ణ, కార్యవర్గ సభ్యులు, ఎస్.రాజమౌళి (తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్) అధ్యక్షులు, స్థానిక ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభాస్ అభిమానులకు గుడ్‌న్యూస్..
# 'స్పిరిట్' విడుదల తేదీ ఖరారు..!

రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులకు గుడ్‌న్యూస్. కనుమ పండుగ సందర్భంగా ప్రభాస్ 25వ చిత్రం 'స్పిరిట్' విడుదల తేదీని ప్రకటించారు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5వ తేదీన థియోటర్లోకి రానుందని సందీప్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఈ పాన్ ఇండియా డైరెక్టర్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్'తో కొత్త ఒరవడి సృష్టించిన సందీప్ రెడ్డి వంగా ఈసారి రెబల్ స్టార్ 25వ సినిమాతో వస్తున్నారు. భారీ యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతున్న స్పిరిట్ పై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. సెన్సేషనల్ డైరెక్టర్, పాన్ ఇండియా స్టార్ కలయికలో వస్తున్న మూవీ కావడంతో హైప్ మామూలుగా లేదు. డిసెంబర్31న "ఇండియన్ సినిమా.. మీ అజానుబాహుడిని చూడు. ఆజానుబాహు.. హ్యాపీ న్యూ ఇయర్ 2026" అంటూ స్పిరిట్ ఫస్ట్ లుక్‌ను సోషల్ మీడియాలో పెట్టారు సందీప్ రెడ్డి. ఈసారి కనుమ సందర్భంగా సినిమా విడుదల తేదీని వెల్లడించారు డైరెక్టర్. కాప్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండగా, ఆయనకు జోడీగా బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ వరల్డ్ మూవీగా రాబోతున్న స్పిరిట్‌ను తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళ, మలయాళ, కన్నడ భాషలతో పాటు చైనీస్, జపనీస్, కొరియన్ భాషల్లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమాలో వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్, కాంచన వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తుండగా.. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# ఎల్లమ్మ కథానాయకుడిగా దేవిశ్రీ



హాస్యనటుడు వేణు యల్దెండి తీసిన 'బలగం' సినిమా తెలంగాణ బతుకు చిత్రంగా కితాబులందుకున్న విషయం విదితమే. తెలంగాణ పల్లె పల్లెల్లో తెరలుగట్టి మరీ ప్రదర్శించిన సినిమా ఇది.దర్శకుడు వేణు మలి ప్రయత్నం కోసం మూడేళ్లుగా తెలుగువారంతా ఎదురు చూస్తూనే ఉన్నారు. తన రెండో సినిమాగా ఆయన 'ఎల్లమ్మ'ను ప్రకటించారు. అప్పట్నుంచీ అడుగడుగునా అవాంతరాలే. ఇందులో హీరోగా చాలామంది పేర్లు వినిపించినా.. ఎవరూ అధికారికంగా ఖరారు కాలేదు. ఓ దశలో సినిమా ఉంటుందా? అనే అనుమానం కూడా జనాల్లో ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు 'ఎల్లమ్మ' కథానాయకుడు ఖరారయ్యాడు. సంగీత సంచలనం దేవిశ్రీప్రసాద్ 'ఎల్లమ్మ'లో హీరోగా నటించనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సంక్రాంతి రోజున మేకర్స్ ఓ గ్లింప్స్ విడుదల చేశారు. ఈ చిత్రంలో దేవిశ్రీ హీరోగా నటించడమే కాక, సినిమాకు సంగీతం కూడా అందిస్తున్నారు. దైవిక శక్తి నేపథ్యంగా, స్థానిక సంప్రదాయాలు, జానపద విశ్వాసాలు, ఆధ్యాత్మిక భావాల మేళవింపుగా 'ఎల్లమ్మ' రూపొందనున్నదని గ్లింప్స్ చెబుతున్నది. స్టన్నింగ్ విజువల్స్‌తో గ్లింప్స్ సాగింది. సుడిగాలిలో ఎగురుతున్న ఓ ఒంటరి వేపాకు.. దాన్ని గమనిస్తున్న ఓ గొర్రెపోతు.. కాళ్లకు గజ్జెలతో పరుగెడుతున్న ఓ వ్యక్తి, మరోవైపు షూస్‌తో పరిగెడుతున్న మరో వ్యక్తి.. ఇలా అంతుచిక్కని ఉత్కంఠ వాతావరణం గ్లింప్స్‌లో కనిపించింది. గాలిలో ఎగురుతున్న వేపాకు మేఘాలను తాకి క్షణాల్లో అమ్మవారి దివ్యరూపంగా మారింది. జోరుగా కురుస్తున్న వానలో ఓ కాలువ గట్టున ఓ పెద్ద చెట్టుకు కొడవలి గుచ్చి ఉంది. ఆ పక్కనే ఒంటిపై చొక్కా లేకుండా ఒక వ్యక్తి నడుముకు డోలు కట్టుకొని రాయిపై కూర్చునివున్నాడు. వేపాకు ఎగురుకుంటూ వచ్చి అతని వెనుక వాలింది. నిదానంగా వెనక్కు తిరుగుతూ 'పర్షి'గా దేవిశ్రీప్రసాద్ రివీలయ్యారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో సినిమాను నిర్మిస్తున్నట్లు గ్లింప్స్ ద్వారా వెల్లడించారు. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# ఇన్స్టాలో ముద్దుగుమ్మ అందాల రచ్చ..!



టిక్ టాక్ ద్వారా మంచి పాపులారిటీ సంపాదించుకొని,అప్పుడు ఏకంగా 1.5 మిలియన్లకు పైగా ఫాలోవర్స్‌ను సంపాదించుకున్న ముద్దుగుమ్మ దీపికా పిల్లి. ఈ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. తన క్యూట్‌నెస్‌తో ఎంతో మంది మదిని దోచుకుంది. బుల్లితెరపైకి యాంకర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ ఓ డ్యాన్స్ షోలో యాకర్‌గా సందడి చేసింది. అంతే కాకుండా బుల్లితెరపై మంచి పాపులారిటీ సొంతం చేసుకొని ఏకంగా సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చి మరింత పాపులారిటీ సంపాదించుకుంది. ఈ ముద్దుగుమ్మ యాంకర్ ప్రదీప్ సరసన అక్కడ అమ్మాయి, ఇక్కడ అబ్బాయి సినిమాలో హీరోయిన్‌గా నటించింది. అంతే కాకుండా పలు సినిమాల్లో హీరోయిన్‌గా నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది. కానీ ఈఅమ్మడు చేసిన సినిమాలన్నీ చాలా వరకు అంతగా హిట్ అవ్వలేదు, అభిమానుల మనసు దోచుకోలేకపోయాయి. దీంతో ఈ ముద్దుగుమ్మకు అంతగా గుర్తింపు రాలేదనే చెప్పాలి. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చేసే రచ్చ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ ఎప్పుడూ తన లేటేస్ట్ ఫొటోస్ అభిమానులతో పంచుకుంటూ నెట్టింట సందడి చేస్తుంది. ఇక తాజాగా ఈ బ్యూటీ పండగ సందర్భంగా మామిడి చెట్ల మధ్య పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో ఈ అమ్మడు అందాలకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. మరి మీరు కూడా ఆ ఫొటోపై ఓ లుక్ వేయండి.

# 'అనసూయకు చీర' ఛాలెంజ్ విసిరిన బీజేపీ నాయకురాలు..





ప్రముఖ సింగర్, డబ్బింగ్ ఆర్టిస్ట్ చిన్మయి శ్రీపాద సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. సామాజిక సమస్యలపై తనదైన శైలిలో స్పందిస్తుంటుంది. ముఖ్యంగా మహిళల సమస్యలపై సోషల్ మీడియా వేదికగా తన గళాన్ని వినిపిస్తుంటుంది. ఆ మధ్యన మహిళల వస్త్రధారణకు సంబంధించి ఒక ప్రముఖ నటుడు చేసిన కామెంట్లపై చిన్మయి కూడా ఘాటుగా స్పందించింది. సామాజిక మాధ్యమాల వేదికగా వరుసగా పోస్టులు పెట్టింది. ఇక ఇదే వివాదంలో స్టార్ యాంకర్ అనసూయ కూడా ఎంట్రీ ఇచ్చింది. మహిలల డ్రెస్సింగ్ పై సదరు నటుడు చేసిన వ్యాఖ్యలను ఖండించింది. అయితే ఈ విషయంలో అనసూయ స్పందించిన తీరుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చాలా మంది ఆమెకు మద్దతుగా నిలిస్తే.. కొందరు మాత్రం ఈ స్టార్ యాంకర్ తీరును తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా బీజేపీ మహిళ నేత ప్రభ గౌడ అనసూయకు చీర ఛాలెంజ్ అంటూ ఒక వీడియోని విడుదల చేశారు. 'సినిమా ఇండస్ట్రీలో అనసూయ కంటే చాలా గొప్ప వాళ్లు ఉన్నారు. వారందరూ కూడా ఎంతో సంస్కారవంతంగా ఉన్నారు. వారిని చూసి అనసూయ నేర్చుకోవాలి. ఎవరైతే అనసూయ కూడా చాలా పద్ధతిగా చీర కట్టుకొని ఉండాలి అనుకుంటారో వారందరూ కూడా నాలాగా ఆమెకు ఒక చీరను పంపించండి' అంటూ 'అనసూయకు చీర ఛాలెంజ్' పేరుతో ఒక వీడియోను విడుదల చేశారు. ప్రభ గౌడ వీడియోపై సింగర్ చిన్మయి స్పందించింది. సోషల్ మీడియా వేదికగా బీజేపీ నాయకురాలికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది... 'బీజేపీ మహిళా నాయకురాలు అనసూయ గురించి మాట్లాడుతూ.. అనసూయకు చీర పంపించి సరిగ్గా దుస్తులు ధరించడం నేర్పించండి అంట ఒక ఛాలెంజ్ చేస్తుంది. దుస్తుల కోసం స్త్రీలు ఏమాత్రం సిగ్గు పడకూడదనే అభిప్రాయం కోసం ఒక మహిళ ఇతర మహిళలను వేధించదంలో ఇలాంటి ఆలోచన కలిగే ఉంటుందని నేను అస్సలు అనుకోలేదు. ఈ ప్రపంచంలో ప్రతి చోట రాజకీయ నాయకులకు స్త్రీలను వేధించడానికి ఇంత సమయం ఉంటుందా' అంటూ చిన్మయి ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.

# సంక్రాంతి సినిమాలు ఏయే ఓటీటీలో రాబోతున్నాయి..



సంక్రాంతి 2026 రేసులో థియేటర్లలో సందడి చేసిన పెద్ద సినిమాలు ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను టార్గెట్ చేస్తున్నాయి. పండుగ సీజన్‌లో బాక్సాఫీస్ వద్ద సందడి చేసిన ఈ చిత్రాలు, త్వరలోనే ప్రముఖ OTT ప్లాట్‌ఫామ్‌లలోకి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాయి. ఆసక్తికరంగా, విడుదల కాబోతున్న ఐదు ప్రధాన చిత్రాల్లో రెండు ఒకే డిజిటల్ వేదికపై స్ట్రీమింగ్ కానుండటం సినీ అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభాస్ కథానాయకుడిగా నటించిన హారర్-కామెడీ ఫాంటసీ థ్రిల్లర్ 'ది రాజా సాబ్' థియేటర్ల తర్వాత వెంటనే OTT ప్రయాణాన్ని ప్రారంభించబోతోంది. ఫిబ్రవరి తొలి వారంలోనే జియో హాట్‌స్టార్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్ మొదలయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇక మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన కుటుంబ వినోద చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు', అలాగే కామెడీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' రెండూ జీ5 వేదికగా ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. వీటిలో చిరంజీవి సినిమా వాలెంటైన్స్ డే చుట్టూ, మరో చిత్రం ఫిబ్రవరి రెండో వారంలో విడుదలయ్యే అవకాశం ఉందని టాక్. యువ హీరో నవీన్ పొలిశెట్టి నటించిన 'అనగనగా ఒక రాజు' సినిమా నెట్‌ఫ్లిక్స్ చేతికి వెళ్లింది. ఈ చిత్రం ఫిబ్రవరి మూడో వారంలో డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమవుతోందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. మరోవైపు, సంక్రాంతి ఎంటర్‌టైనర్‌గా మంచి స్పందన దక్కించుకున్న 'నారీ నారీ నడుమ మురారి' థియేటర్లలో నాలుగు వారాల ప్రదర్శన తర్వాత అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.

మొత్తంగా చూస్తే, ఈ సంక్రాంతి సినిమాలన్నీ దాదాపు 28 రోజుల OTT విండోను పాటిస్తూ, థియేటర్ల తర్వాత ఇంటి వద్దే పూర్తి స్థాయి వినోదాన్ని అందించడానికి రెడీ అవుతున్నాయి. థియేటర్ మిస్ అయినవారికి ఇది పండుగలా మారనుంది. మరి ఈ చిత్రాల ఓటీటీ రిలీజ్ డేట్స్‌పై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి మరి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**